వస్తువు విలువ ఆశ్రయాన్ని బట్టికూడా వుంటుంది అయితే, ఆశ్రయాల విలువ వేరే వుంటుంది. అవసరంవస్తే, ఇత్తడో, పుత్తడో అప్పుడు తేలుతుంది.

మానిక సెలప్ప అరవై యేళ్ళకే - డెబ్భైయేళ్ళవాడిలా కనబడుతున్నాడు. నిత్యం కాలవలో ఒంగి-కూర్చుని మట్టినితీసి జల్లించడంతో అతని చేతివేళ్ళు చిత్రమైన రంగుల కొచ్చేశాయి.




ఒంగి కూర్చొని-కూర్చొని అతని నడుము వొంగిపోతె, అసమాను కూర్చొనుండటంవల్ల కాళ్ళు లావుగా వుబ్బిపోయాయి. తెల్లని జుట్టుని అదిమి పెడుతూ తుండుగుడ్డ చుట్టాడతను.

తెల్లగా బొల్లితేలిన పెదవుల మధ్య సగంకాలి ఆరిన చుట్ట వుంది. ఒంటికున్న గోచి అతని శరీరాన్ని పూర్తిగా కప్పలేక పోతోంది. ఒంగి కూర్చుని సెల్లప్ప కాలవలో మట్టి చేతుల్తో తీసి, జల్లెడలో వేశాడు. జల్లెడిలోంచి నీరు క్రిందకి దిగిపోయింది. జల్లెడలోఉన్న గాజు పెంకులు నీరెండకు మెరుస్తున్నాయి. సెల్లప్ప వణికే చేతుల్తో వాటినేరి ఒక పక్కగా పోశాడు. మళ్ళీ జల్లించి అందులోఉన్న బొగ్గు ముక్క లొకపక్క, చిన్న చిన్న ఇనపముక్క లొక పక్క-పుల్ల ముక్కలు- గుట్టా పోగులుగా వేయడం మొదలెట్టాడు.

కాలవ తుక్కులోంచే జీవనోపాధి సెల్లప్పకు. సెల్లప్ప తాత మానిక కోటప్ప రెండెకరాల రైతు. సెల్లప్ప తండ్రి మానిక పెంచయ్య. పాలేరు. అయిదేండ్ల క్రితం వరకు సెల్లప్ప కాలవలు కడిగే పనే చేసేవాడు తన వంశం ఎందుకిలా దిగజారి పోతోందో— అనుకుంటూ ఉంటాడతను. సెల్లప్ప మూడోభార్య సన్నాసయ్యతో లేచి పోయిందగ్గర నుంచి ఒంగిపోయాడు— ఇద్దరి పిల్లల్ని తనకే వదిలేసి పోయిందని మరీ కృంగిపోయాడు, మొదటి ఇద్దరు పెళ్ళాలవల్ల ముగ్గురు, మూడో భార్యకు ఇద్దరు- మొత్తం అయిదుగురు సెల్లప్పకు బరువే అయ్యారు. బరువు భుజాన్నేసుకొని కాలవ ఈదడం మొదలెట్టేసరికి మున్సిపాలిటీలో కాలవ కడిగే పనిలోంచి సెల్లప్పకు పింఛనిచ్చేశారు. అప్పటి నుంచి మరేపనీ చేతకాని సెల్లప్ప కాలవలోనే చెయ్యెట్టాల్సి వచ్చింది.

"ఏరా సెల్లప్ప ఏమైనా సిక్కిందిరా" అడిగాడు సివాలయ్య. సివాలయ్య రోడ్డు కవతల వైపు కాలవలో మట్టి జల్లిస్తున్నాడు.


"లేదురా అబ్బి గుప్పెడు బొగ్గులైనా ఇంకా సిక్కనేదు." అన్నాడు సెల్లప్ప జల్లిస్తూనే.

"ఏది ఓ సుట్టముక్కుంటే పారేద్దూ."

"సామెత మాదురుందిరా అబ్బి. పొద్దుట్నుంచి టీ నీళ్ళే లేవు. సుట్టముక్కట - సుట్టముక్క.. యాడ తెచ్చేదిరా. ఈ సుట్ట నా బతుకునాగే వెలుగుతోంది, ఆరుతోంది." అంటూ సెల్లప్ప నోట్లో చుట తీసుకొని చూసి తలగుడ్డలోవున్న అగ్గిపెట్టెతో ముట్టించాడు.

"బుల్లిగాడ్ని ఇస్కూలు కంపినావా ?"

"ఆఁ.....ఎల్లేడనుకో. రేపు ఆడు పుట్టిన




ఈ కారూను 'పంచ్' పత్రికనుంచి పునర్ముద్రితం! తెలుగు కార్టూనిష్టులు యింతవరకూ డెవలప్ చేయని అతి చక్కని "త్రీడైమెన్షనల్ వ్యూ" ఈ కార్టూనులో చూడగలం. ఇలాటి 'వ్యూ' వున్న కారూను వెనువెంటనే పాఠకుల నాకర్షిస్తుం దనడంలో సందేహంలేదు

---

పండుగ కొత్త సొక్కా కావాలంటాడు. ఏం తెచ్చేదిరా అబ్బి! కుట్టేసిన పాత సొక్కాయేనా కొనకుంటె ఊరుకునేటట్టు లేడు.... కుర్రనాగన్న ఆడి సరదా ఆడిది" దగ్గు చుటబెట్టుకొని రావడంతో ఆగేడు సెల్లవ్వ. అతని గుండెలు ఆయాసంతో ఎగిసిపడుతున్నాయి.

"ఏ కాలవలో ఏ చేటి దొరుకుతుందో నీకంటె ఏడికి తెలుసురా. ప్రయత్నం సెయ్. నలుసంత బంగారపు రజను దొరికినా బుల్లిగాడికి సొక్కా కుదిరేత్తుంది." అన్నాడు సివాలయ్య.

---


మిమ్మల్నీ, మీకుటుంబాన్నీ, అందరినీ, అలరించే నవజ్యోతి వారి
జనప్రియ పుస్తకమాల

| | | |
|---|---|---|
| జనరంజని | ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి | 12-00 |
| తుఫాన్ | డా॥సి. ఆనందారామం | 10-00 |
| ఆత్మబలి | " (సంసారబంధం సినిమాగా రూపొందుతున్న నవల) | 8-00 |
| ఎన్నెన్నోకాంప్లెక్సులు | " | 8-00 |
| చిత్రారణ్యం | శ్యామలా జయరామిరెడ్డి | 8-00 |
| చిరుగాలిలో సిడిగంటలు | జొన్నలగడ్డ లలితాదేవి | 8-00 |
| లైఫ్ పార్ట్నర్ | " | 8-00 |
| శివజ్యోతి | " | 8-00 |
| బెటర్ హాఫ్ | " | 8-00 |
| తండ్రీ కొడుకుల కథ | " | 8-00 |
| కూర్పు-నీ-నేర్పు (గేయాలు) | పాటిబండ్ల విజయలక్ష్మి | 8-00 |

పైపుస్తకాల్లో ఏ రెంటి మొత్తంలో, రూపాయి తగ్గించి, M.O. పంపినా, పోస్టేజి మేము భరించి, రూపాయికే V.P.P లో పంపగలము

నవజ్యోతి పబ్లికేషన్స్ ఏలూరురోడ్డు, విజయవాడ-2

## మల్లెపందిరి

### పండ్లు పండే రాయి

భవభూతి తల్చుకుంటే రాళ్ళే ఏడ్చాయి. శంకరాచార్యుడు తల్చుకుంటే రాయే పళ్ళు పండింది. ఏమైందంటే–

ఆయన జీవించిన రోజుల్లోనూ ఈ రోజుల్లోలాగే చాలామంది జనం వున్నారు. వాళ్ళ మధ్య ఆయనా వున్నాడు. వాళ్ళంతా గుంపులు గుంపులుగా పరుగులు పెట్టి, కొన్ని లతల్ని ఆశ్రయిస్తున్నారు. అవన్నీ దట్టంగా ఆకులున్న లతలు. ఆ లతలకు అనేక గుణాలున్నాయి. ఈయన బుద్ధి ఇంకోలా సరిగెట్టింది. తిన్నగా వెళ్ళాడు. అక్కడ ఒక ఆకుల్లేని తీగ వుంది. అది ఒక పాత రాయిని చుట్టుకుని ఉంది. దాన్ని ఆశ్రయించాడు. తకీమని పండు సంపాదించాడు ఆ రాతి నుండి. అందరికీ కేక పెట్టాడు. "ఈ రాతిని చుట్టుకున్న ఆకుల్లేని తీగని సేవించాలర్రా- ఇక్కడే ఫలం దొరుకుతుంది" అని. వినేవారెవరు?

సపర్ణామాకీర్ణాం కతిపయగుణైః సాదరమిహ
శ్రయన్త్యన్యే వల్లీం మమ తు మతిరేవం విలసతి।
అపర్ణైకా సేవ్యా జగతి సకలైర్యత్పరివృతః
పురాణోఽపి స్థాణుః ఫలతి కిల కైవల్యపదవీమ్॥

పాత రాయి=శివుడు. ఆకుల్లేని తీగ=అపర్ణ. ఫలం=కైవల్యం.

—సౌభరి

"నీది సేద తంరా సివాలయ్యా నిత్తెం బంగారం దొరికితే మన బతుకలిలా ఎందుకుంటాయిరా...." ఆరిపోతున్న చుట్టని ఎండిపోయిన దవడలు వెలగబెట్టడానికి ఎగిసి పడుతున్నాయి. ఆయాసం రావడంతో చేసే పని ఆపి, చతికిలబడి కూర్చున్నాడు సెల్లప్ప.

రోడ్డు పక్కనుంచి వెళ్తున్న ఒకడు సెల్లప్ప దగ్గరకు రాగానే ముక్కుకు జేబు రుమాలు అడ్డం పెట్టుకొని "ఇడియట్స్- కాలవంతా పైకి తోడి న్యూసెన్సు క్రియేట్ చేస్తున్నారు" అని విసుక్కుంటూ వెళ్ళిపోయాడు.

"అవును బాబు మేము ఇడట్లమే.... ఎందుకంటే ఎవడి పొట్టో కొట్టి ఎవడి నెత్తినో చెయ్యెట్టి సంపాదించలేక మీ మలమూత్రాలున్న కాలవలో మా బతుకులు ఎతుక్కుంటున్నాము బాబు. అందుకు మేము ఇడట్లమె" అనుకున్నాడు సెల్లప్ప.

"ఏటి సెల్లప్ప అలా కూర్చుండిపోనావు. పొటి పోలీసొచ్చినాడంటె నూసెనును కింద ఏసనుకి నాకెళ్ళగలడు. బేగ కానియ్" అన్నాడు సివాలయ్య.

సెల్లప్ప జల్లెడేసిన మట్టిని చేటలోపోసి కాలవ నీళ్ళలో కడిగి మట్టిని పరీక్షగా చూస్తున్నాడు. చేటలో మట్టిని కడిగి చూస్తున్న అతని చేతులు ఆగిపోయాయి. చేతికి తగిలిన వస్తువుని తీసి, కాలవనీళ్ళలో కడిగి చూశాడు. కళ్ళు చిట్లించి ఒకసారి చుట్టూచూసి కళ్ళకు దగ్గరగా పెట్టుకొని మరీ చూశాడు. పొడిలేని వుంగరం అది. సన్నటి తీగతో రెండు చుట్టలుంది. "ఇది వుంగరంలా వుందె - బంగారమేనా. ఇత్తడా" అనుకుంటూ నేలమీద రాసి చూశాడు. సెల్లప్ప కంతు వట్టలేదు. "బంగారమయితే బాగుండును" అనుకుంటూ తల గుడ్డ తీసి గుడ్డలో ఒకమూల ముడేశాడు. మట్టికుప్ప కలబోశాడు–ఎండబెట్టిన బొగ్గు ముక్కలు సర్ది ఆరబోశాడు. అది కదిలించాడు, ఇది కదిలించాడు. "ముందిది బంగారం అవునోకాదో తేల్చుకోవాల్చిందే" అనుకుంటూ నడుంమీద చేతులేసుకొని లేచి నిలబడ్డాడు. సెల్లప్ప లేవడానికి అరనిమిషం పట్టింది. "ఒరేయ్ అబ్బి సెంటర్ కెళ్ళొత్తాను- ఈ బొగ్గు ముక్కలు - అవి సూస్తువుండహే" అన్నాడు సివాలయ్యతో.

"అట్టాగేలేరా బేగ వచ్చెయ్. మళ్ళ పొట్టి పోలీస్ వత్తె పానాలు తినేత్తాడు." సివాలయ్య జల్లిస్తూ అన్నాడు.

సెల్లప్ప కాళ్ళీడ్చుకుంటూ సెంటర్లో కొచ్చాడు. కంసాలి సింహాచలం కొట్టుదగ్గ రాగి లోపలకు చూశాడు. కొట్లో ఒక కంచి చీర కట్టుకొన్నామె, స్ట్రెచ్ ప్యాంట్ కట్టు

### సింగారమ్మ- బంగారయ్య

—టీవీ.



కొన్నాయన కలిసి నెక్లెస్ కేటలాగులు
చూస్తున్నారు.

"ఏ డిజైన్ చేయమంటారమ్మ" అడుగు
తున్నాడు సింహాచలం. సెల్లప్ప లోపల
జనాన్ని చూసి కొట్టు బయటే నిలబడి
పోయాడు.

సెల్లప్పకు బంగారం పిసర్లు, ర జ స్లు
దొరికినపుడల్లా సింహాచలంకొట్లోనేయిచ్చి
అతగాడిచ్చిన డబ్బు తీసుకోవటం అల
వాటు. అరగంట గడిచినా లోపల మను
ష్యులు బయటకు రావటంలేదు. ఎండ
క్రమేణ పెరుగుతోంది. ప్రొద్దుట్నుంచి
టీ నీళ్ళుకూడా కడుపులో పడని సెల్లప్పకు
కళ్ళు తిరుగు తున్నాయి. కళ్ళు వచ్చబడి
బజారునవెళ్ళే బస్సులు రెండేసి బస్సుల్లా
కనబడుతున్నాయి. కొట్లోకి చూశాడు. ఆ
తర్వాత నెమ్మదిగా మెట్లెక్కి కొట్లోకి
అడుగేసి ఒక మూలగా కూర్చుని గోడ
కానుకొన్నాడు. అలసటగా కళ్ళు రెండూ
మూసుకున్నాడు. మెట్లెక్కిన అలసటకు
భారంగా వగరుస్తున్నాడు. డిజైనులు
చూస్తున్న కంచిచీర అలికిడికి తల త్రిప్పి
సెల్లప్ప కేసి చూసింది. కర్చీఫ్‌తో ముక్కు
మూసుకుంటూ నొసలు చిట్లించింది. ఆమె
చిట్లించిన నొసలు - సింహాచలం దృష్టి
సెల్లప్ప కేసి తిప్పింది. అతని కరికాలి
మంట నెత్తికొచ్చింది.

"ఏంట్రా వెధవ లంజాకొడకా నీకిక్క
డేం పని" గట్టిగా అరిచాడు సింహాచలం.

సింహాచలం కేకకు సేద తీర్చు కొం
టున్న సెల్లప్ప ఉలిక్కిపడి కళ్ళు తెరి
చాడు. డొక్క ఎగరేస్తూ ఆయాసపడుతూ
"అదికాదు బాబయ్య...."

సెల్లప్ప మాట పూర్తికానివ్వలేదు
సింహాచలం.

"లోపలకెందు కొచ్చావు. వెధవ కాలవ
వాసనా నువ్వూను-మీ బ్రతుకుల్లాగే మీరూ
వాసనే" అంటూ చీదరించి పారేశాడు.

కంచిచీర ముక్కు పుటా లెగరేస్తూ,

"ఎవడువాడు" అడిగింది సింహా
చలాన్ని. సింహాచలం యిక కోపం పట్ట
లేకపోయాడు.

"లేరా–ముసలి నా కొడకా–లే.... బయ
టికి నడు" అంటూ సెల్లప్ప దగ్గరకొచ్చి
గుడ్లెర్ర జేశాడు.

సెల్లప్ప నెమ్మదిగా లేచి గుమ్మం పట్టు
కొని మెట్లు దిగాడు. ఎండలోనే బయట
కాలవ వారన చతికిల బడ్డాడు. "ఇంకో
కొటుకెళ్ళి సూపిత్తే? అమ్మో-ఇంకో కొట్టు
వాళ్ళు సూత్తే సింహాచలంబాబు వూరు
కొంటాడా? ఒక వేళ వెళ్ళినా వాళ్ళు
సూత్తారా? ఈళ్ళల్లో మా లావు కటుంది.
ఏంటో ఈబాబు కోప్పడినాసాలామంచోడు

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గలవారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును మొదటి కోర్సుతోనే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి

GAUTAM CHIKITSALAYA
(S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B.A., సెక్స్‌స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్, వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్ర స్ఖలనము-శుక్లనష్టము, సుఖ రోగము లకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

SUVARNA




SPRINGFIELD AGENCIES (Regd.)
E-32 FATEH NAGAR NEW DELHI-110018

ORDER FORM — POST TODAY


[illegible]

The Manager
Springfield Agencies (Regd.), New Delhi-110018

Dear Sir,
Please send me One Springfield Supershot-77 Air Rifle on Rs. 20 · per month instalment alongwith all the documents for possession. As per your instalment system I agree to pay the instalments regularly

NAME.................... AGE......YEARS
ADDRESS..........................................
P.O ............ PIN ☐☐☐☐☐☐ DIST............
OCCUPATION................ SIGN..............

FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS
[illegible]





అనుకుంటూ కూర్చున్నాడు సెల్లప్ప. అతనికి బుల్లిగాడు పుట్టినరోజు జ్ఞాపకానికొచ్చింది.

"ఆడదృష్టమే ఏటో. ఇది బంగారమే అయితే ఎర్రి ఎధవకి బిడ్డిక్కింద కుట్లేసిన సొక్కా ఏంటి దర్జాగా దొరబాబునాగ వరకాల గుడ్డ కుట్టించుకొంటాడు. ఆనక డబ్బుమిగిల్తే పెద్దపిల్లకి రయికోటి కొనాలి అది సిరిగిన రైకలో ఎదిగిన అవయవాల్ని కప్పెట్టుకోనేక సిగ్గుతో సితికిపోతుంటే- ఎదవ నంజికొడుకు పెంచయ్యగాడు ఇందాక సిలిపిసూపులు సూత్తున్నాడు. గాడిద నా కొడుకు పెళ్ళాన్ని పోసించుకోలేని నా కొడుకు - నా గుంటకేసి ఎదవ సూపులు వాడూను. యదవ నంజ కొడుకు...."

సెల్లప్ప ఆలోచనలు భంగపరుస్తూ కంచి చీర - చీర పయిట పట్టుకొని స్ట్రెచ్ పాంటు వెళ్ళిపోయాయి.


# శ్వేతవర్ణపుమచ్చలు



క్రొత్తగా కనిపెట్టబడినది మచ్చంపై కొద్దిగా మందు వేసినట్లయితే వాటిమీద ఉన్న మలినం శీఘ్రంగా వదులుతుంది. ఆ మచ్చల యొక్క రంగు మారిపోయి అసలు చర్మంలో కలిసిపోతుంది. ఒక్కసారి వాడండి మరియు దాని ప్రభావాన్ని చూడండి.

SHYAM AYURVED BHAVAN
P.O. KATRI SARAI (GAYA)


సెల్లప్ప మెట్లెక్కి సింహాచలం గుమ్మంలో నిలబడి "నీతో పనుంది బాబూ" అన్నాడు.

సింహాచలం కేటలాగు మూసి గుమ్మం దగ్గరకొచ్చి "ఏంటి" అడిగాడు. సెల్లప్ప మాట్లాడకుండా తలగుడ్డలో ఉన్న మూట విప్పి ఉంగరం అందివ్వబోయాడు.

సింహాచలం ఉంగరంకేసి చూస్తూ "కిందెట్టు" అన్నాడు.

సెల్లప్ప గుమ్మం దగ్గర చతికిలబడి వుంగరాన్ని క్రింద పెట్టాడు సింహాచలం గ్లాసులో నీళ్ళు దానిమీదపోసి అందుకొని పరీక్షగా చూశాడు. అక్కడనుంచి పని ముట్లున్న బల్లదగ్గర కెళ్ళి వుంగరాన్ని గీటురాయిమీద గీసి చూశాడు. ఆ తర్వాత వుంగరం బల్లమీద పడేసి "అయితే యేటంటావు. దీనికోసమా. ఇందాక వచ్చావు? ఎప్పుడు పడితే అప్పుడు రావటమే. ఏదో ముసలి నాకొడుకువని దయతలచి నీవు తెచ్చే చెత్తంతా కొంటుంటే- నా బేరాలు పాడుజేత్తావా" అంటూ జేబులోంచి రెండు రూపాయలు తీసి సెల్లప్ప కూర్చున్నకేసి విసిరాడు. ఆ తర్వాత ఇనపగొట్టం అందుకొని నిప్పుల్ని ఊదటం మొదలెట్టాడు. సెల్లప్ప లేవలేదు. ఆ నోటు అందుకోనూలేదు.

"అది బంగారం కాదా బాబు" అడిగాడు సెల్లప్ప.

సింహాచలం నిప్పుల్ని ఎగదోస్తూ మాట్లాడలేదు.

"నిన్నే బాబు- దానికొచ్చేది రెండు రూపాయలేనా?"

సింహాచలం తల ఎత్తి "అవునురా" అన్నాడు.

"అది బంగారం కాదా బాబు."

"కాదు ఇత్తడిముక్క."

"మరి మీ రెందుకు ఉంచుకుంటున్నారు బాబూ"

"ఉంగరం చేయించుకునేవాళ్ళకి అదికి పనికొస్తుందని- అదైనా నా కక్కరలేదు. పిల్లలుగల వాడవని జాలితో తీసుకోవటం అంతే." అన్నాడు సింహాచలం ఆతర్వాత మళ్ళా గొట్టం అందుకొని ఊదటం ఆరంభించాడు.

"బంగారంకాదా బాబు- ఎంతో ఆశ పడ్డాను. ఏది సూడనీ బాబు" అడిగాడు సెల్లప్ప.

సింహాచలం చేస్తున్న పని ఆపి బల్లమీద వుంగరం అందుకొని సెల్లప్పకేసి విసిరి "నా మీద అనుమానమా? నేను బంగారం కాదంటే మా పనివాళ్ళు యెవరైనా యిది బంగారం అనగలరురా? ఎన్ని చోట్లచూపించినా ఉల్లి—మల్లి అవుతుందిరా" అన్నాడు సింహాచలం నవ్వుతూ.

"అవును బాబూ-నా నెరగనేంటి బాబు- నువ్వు కాదంటే అంతే బాబు. నా నెరగనేంటి" అంటూ ఆ ఉంగరాన్ని అటూ ఇటూ తిప్పి టక్కున గుమ్మం కవతల పారుతున్న కాలవలో విసిరేసి నెమ్మదిగా లేచి నిలబడ్డాడు.

సింహాచలం చేతిలో గొట్టం జారిపడింది

"అదేం పనిరా- ఇస్తున్న రెండురూపాయలు కాదని విసురేసుకొన్నావు" అడిగాడు సెల్లప్పని. సెల్లప్ప మాట్లాడలేదు. వెనక్కి తిరిగి మెట్లుదిగి వెళ్ళిపోయాడు.

* * *

అరగంట తర్వాత సెల్లప్ప మళ్ళీ అదే సెంటర్ కొచ్చేసరికి సింహాచలం కొట్టు దగ్గర నలుగురైదుగురు నిలబడి వున్నారు. సింహాచలం కాలవలో చెయ్యెట్టి కెలుకుతున్నాడు.

"పాపం ఆయన చిన్నపిల్లడి ఉంగరం చేసి ప్రక్కన పెట్టి నిప్పులమీద నీళ్ళు పోశాడట, నీళ్ళతోపాటు ఉంగరం కాలవలోకి కొట్టుకుపోయిందట. వెతుక్కుంటున్నాడు" అన్నారెవరో.

సెల్లప్ప వింటూ నిలబడ్డాడు. అందులో వొకడు సెల్లప్పనిచూసి "సింహాచలంగారూ వీడు తీస్తాడేమో అడగండి" అన్నాడు.

సింహాచలం టక్కున తల యెత్తి సెల్లప్పని చూశాడు- అంతే. కాలవలో పెట్టిన చేయి ఆగిపోయింది.

బిగుసుకొని పోయాడు.

సెల్లప్ప రెండడుగులు సింహాచలంకేసి వేసి "ఏటి బాబు వెతుకుతున్నావు. ఇత్తడి ఉంగరంకే. అది బంగారం అని నాకూ తెలుసు బాబు, అయినాయిసిరేశాను,

నువ్వు కాదన్న తర్వాత అది బంగారంగా సలామణి కాదని యిసిరేశాను. అదినీకుదొరకదు. మళ్ళీ ఏ మానిక సెల్లప్పకొ దొరకాల్సిందే" ఇందాక యేటన్నావుబాబు. మావి కాలవ బతుకులు. కాలవ వాసన అన్నావు కదూ. అవును బాబూ మావి కాలవ బతుకులే. మా వొంటి నుండేది మురికివాసనే. కాని మా మనసులు మురికి కాదుబాబు. నీ దగ్గర సెంటు పూసుకొన్నా — నీ మనసు కాలవే బాబు-కాలవే- నీ మనసు కాలవే." అంటూ నెమ్మదిగా అక్కడ్నుంచి కదిలాడు. విషయం అర్థంకాని జనం అర్థమయిన సింహాచలం కాలవదగ్గరే ఉండిపోయారు. కాలవలో బతికే మనిషి దూరంగా నడిచిపోతూనే ఉన్నాడు. ★





మీ బాబు బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికుడా ? ఆ మురికి వదలగొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్.

హై పవర్ సర్ఫ్‌లో ఉంది అతి శక్తివంతమైన ఫార్ములా దానిలోని హెచ్చు ఉతికే శక్తి మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్.

సర్ఫ్ రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతి ఇస్తుంది సర్ఫ్. సర్ఫ్‌తో మీ బట్టలు ఉతికినప్పుడు దాని మహత్యం ఏమిటో మీకే తెలుస్తుంది, కళ్లను ఆకట్టుకొంటుంది. అందుకే ఎక్కువమంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.




**ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.**

హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన. లింటాస్ SU. 221-203 TL